క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ అర్బన్ : జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐ కళాశాలల్లో ఖాళీగా ఉన్న ట్రేడ్‌లో రెండో విడతలో భర్తీ చేసేందుకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ వి.రాధాకృష్ణ గురువారం తెలిపారు. ఈ నెల 15 వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో ఒరిజినల్ సర్టిఫికెట్లను స్కాన్ చేయాలని, మొదటి విడతలో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులతో పాటు సీట్లు రాని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలన్నారు.

క్షీరాభిషేకం



డోర్నకల్ : ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రు నాయక్ ఫ్లెక్సీకి గాంధీ సెంటర్‌లో గురువారం నాయీబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటుకు రాంచంద్రు నాయక్ సానుకూలంగా స్పందించి సీఎంకు సిఫారసు చేయడాన్ని హర్షిస్తూ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు చిత్తలూరి వీరభద్రం, ఆవుదుర్తి మల్లిఖార్జున్, వీరబాబు, రవి, వెంకట్, ప్రభాకర్, శ్రీను, కాంగ్రెస్ నాయకులు మాదా శ్రీనివాస్, కాలా సుశీల్‌కుమార్‌జైన్ తదితరులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

మహబూబాబాద్ అర్బన్ : పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన నాయీబ్రహ్మణ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేస్తామని నాయీబ్రహ్మణ అఫిసీయల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వై.కృష్ణప్రసద్, కొలిపాక మల్లయ్య అన్నారు. ఈ నెల 14న ఆదివారం మానుకోట గంగపుత్ర సంఘం భవనంలో పురస్కారాల ప్రదానం ఉంటుందని, అర్హులైన విద్యార్థులు 96768 06774, 98664 52112, 93470 19203 నంబర్లతో సంప్రదించాలన్నారు.

బాసర ట్రిపుల్‌ఐటీకి ఎంపిక



షేక్ అఫ్రీన్

కురవి : మండలంలోని నేరడ మోడల్ స్కూల్ విద్యార్థిని షేక్ అఫ్రీన్ బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఆర్.అరుణ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పదో తరగతి పరీక్షల్లో షేక్ అఫ్రీన్ మండల టాపర్‌గా నిలిచినట్లు ఆమె వివరించారు. బాసర ట్రిపుల్‌ఐటీలో సీటు సాధించగా ఆమెను ఉపాధ్యాయులు అభినందించారు.



జశ్వంత్

దంతాలపల్లి : మండలంలోని కుమ్మరికుంట్లకు చెందిన రాచకొండ జశ్వంత్ బుధవారం వెలువడిన బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించాడు.

మౌలిక వసతులు కల్పించాలి

మహబూబాబాద్ : దళిత వాడల్లో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించాలని డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి వి.చిరంజీవి డిమాండ్ చేశారు. సీపీఐ అనుబంధ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

చికిత్స పొందుతున్న వివాహిత మృతి



ఉమారాణి (ఫైల్)

దంతాలపల్లి : మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామానికి చెందిన మిడుతపల్లి ఉమారాణి (28)ని నర్సింహులపేట మండలం ముంగిమడుగు గ్రామానికి చెందిన దేవదానంకు ఇచ్చి వివాహం చేశారు. అయితే ఉమారాణి గత నెల 26న తల్లి వద్దకు వచ్చింది. తనకు ఆస్తిని వాటాలు పంచమని అడుగగా, తన తల్లి ఇప్పుడే ఆస్తిని ఇస్తే తాను ఎలా బతికేదని నచ్చచెప్పింది. గత నెల 28న సాయంత్రం కడుపులో నొప్పిగా ఉందని తల్లితో చెప్పగా, చికిత్స నిమిత్తం వరంగల్ నగరంలోని ఏకశిల ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరీక్షలు నిర్వహించిన వైద్యులు విషం తాగిందని తెలిపారు. ఈ విషయం ఉమారాణిని అడుగగా ఎలుకల మందు తాగానని చెప్పింది. చికిత్స పొందుతూ బుధవార మృతిచెందింది. తల్లి రాధమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కరుణాకర్ తెలిపాడు.

'రైతుల సూచనలు నివేదిస్తాం'

కురవి : రైతు భరోసా పథకంపై రైతులు ఇచ్చిన సూచనలు, సలహాలను నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు పంపిస్తామని ఏఓ మంజుఖాన్ అన్నారు. గురువారం సీరోలు మండలం కాంపల్లి రైతు వేదికలో రైతు భరోసా పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు.

సకాలంలో రైతు భరోసా అందించాలి

డోర్నకల్ : పంట సాగుకు ముందే పెట్టుబడి కోసం రైతు భరోసా నగదు జమ చేయాలని పలువురు రైతులు కోరారు. మండలంలోని గొల్లచర్ల రైతువేదిక భవనంలో గురువారం డోర్నకల్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో రైతు భరోసాపై నిర్వహించిన సమావేశంలో రైతులు మాట్లాడారు. గ్రానైట్ క్వారీ భూములు, వెంచర్లు, గుట్టలకు రైతు భరోసా పథకాన్ని నిలిపివేయాలని కోరారు.

విప్లవవీరుడు దొడ్డి కొమురయ్య



నెహ్రూసెంటర్: దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

నెహ్రూసెంటర్ : తెలంగాణలో భూస్వామ్య దోపిడి, వెట్టిచాకిరి విముక్తికి వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసిన తొలి విప్లవ వీరుడు దొడ్డి కొమురయ్య అని సీపీఐ (ఎంఎల్)మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి పాయం చంద్రన్న అన్నారు. దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి గురువారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రన్న మాట్లాడుతూ... దొరలు, పెత్తందారులను ఎదురించి పోరాడి పది లక్షల ఎకరాల భూములను కమ్యూనిస్టుల నాయకత్వంలో పేదలకు పంచారని, భూస్వాముల చెరనుంచి మూడు వేల గ్రామాలకు విముక్తి కల్పించారని తెలిపారు. కార్యక్రమంలో కొత్తపల్లి రవి, పూనెం ప్రభాకర్, ముల్కురి జగ్గన్న, బిల్లకంటి సూర్యం, ఉమ్మగాని సత్యం, కె.భాస్కర్‌రెడ్డి, పైండ్ల యాకయ్య, మల్లేష్ పాల్గొన్నారు. అలాగే గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. పయ్యావుల మల్లయ్య, చీర అశోక్, అమడగాని రఘు, రాకేష్, యాదగిరి, మల్లయ్య, ప్రభాకర్, శ్రీను, కుమారస్వామి, వెంకన్న, కల్యాణ్, అనిల్, రమేష్ పాల్గొన్నారు. దొడ్డి కొమురయ్య వర్ధంతిని సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక వీరభవన్‌లో గురువారం నిర్వహించారు. పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, జలగం ప్రవీణ్, మాలోత్ రవీందర్ పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి

కేసముద్రం : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో, ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త ఉద్యమించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారి రవికుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఓ గార్డెన్స్‌లో సీపీఎం జిల్లాస్థాయి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, దొడ్డి కొమురయ్య వర్ధంతి నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గునుగంటి రాజన్న, సోమయ్య, బొబ్బాల యాకూబ్‌రెడ్డి, అలవాల వీరయ్య, మండ రాజన్న, శ్రీనివాస్, రాజమౌళి, ఉపేందర్, మహేష్, మోహన్, హరినాయక్, అశోక్, రామ్మూర్తి, సీతారాంనాయక్, భాగ్యమ్మ, మోడెం వెంకటేశ్వర్లు, చాగంటి కిషన్, నక్క సైదులు, జయరాజ్ పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య వర్ధంతి

నెల్లికుదురు : దొడ్డి కొమురయ్య వర్ధంతిని గురువారం సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు ఆలేరు, మేచరాజుపల్లి గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంజంపల్లి వీరన్న, బండపల్లి వెంకటేశ్వర్లు, యాకయ్య, కే శవులు, వెంకన్న, రమేష్, బాబు, రాములు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

కొమురయ్య అమరత్వమే స్ఫూర్తి

కురవి : మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి, కరణం రాజన్న, నాయకులు తురక రమేష్, దూదికట్ల సారయ్య, నిలుగొండ నాగేశ్వర్‌రావు, కొలగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

దొడ్డి కొమరయ్యకు నివాళి

బయ్యారం: తెలంగాణ విముక్తి పోరాటంలో ప్రాణాలర్పించిన దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా గురువారం బయ్యారంలో ఆయన చిత్రపటానికి మాస్‌లైన్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. పార్టీ డివిజన్ కార్యదర్శి జగ్గన్న, మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం, నాయకులు సత్యం, ధనుంజయ్, పూర్ణ, రమేష్, వెంకన్న, శ్రీను, నారాయణరెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం : ఇనుగుర్తి మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి, అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమాన్ని అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. అదే విధంగా కేసముద్రం, ఇనుగుర్తి మండల కేంద్రాల్లో సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు పప్పుల వెంకన్న, బేతమళ్ల చంద్రయ్య, బొబ్బిలి మహేందర్‌రెడ్డి, శీలం రాజిరెడ్డి, వద్దిరాజు వెంకటేశ్వర్లు, చిన్నాల కట్టయ్య, కుమార్, మామిడి శోభన్, శ్రీనివాస్, కందాల రంగన్న, ఓరుగంటి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలో..

గార్ల : గార్లలో దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి గొర్రెల, మేకల పెంపకందార్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇమ్మడి గోవింద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాసరావు, వి.పెద్దవెంకటేశ్వర్లు, అంబటి వీరస్వామి, అలువాల సత్యవతి, రామకృష్ణ, టి నాగేశ్వరరావు, టి రమ, మౌనిక, నాగరాజు పాల్గొన్నారు.

గూడూరు : మండల కేంద్రంలో యాదవ సంఘం, సీతానగరంలో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యాదవ సంఘం మండల నాయకులు నూకల ఉపేందర్‌యాదవ్, గుండెబోయిన మల్లేష్, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా డివిజన్ నాయకుడు ఈరెల్లి మల్లేష్, యాదవ సంఘం నాయకులు బత్తుల వెంకన్న, నూకల సురేందర్, లక్ష్మణ్, రాసాల శ్రీనివాస్, వంగపండ్ల మల్లేష్, పోతరాజు రవి, కసరబోయిన వీరమల్లు, ప్రజాపంథా నాయకులు కొమురయ్య, భద్రక్క, పాపయ్య, వెంకటయ్య, వీరమల్లు, లక్ష్మి పాల్గొన్నారు.



నెహ్రూసెంటర్: దొడ్డి కొమురయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



గూడూరు: యాదవసంఘం ఆధ్వర్యంలో..



కురవి: సీపీఐ కార్యాలయంలో..

దంతాలపల్లి : దొడ్డి కొమురయ్య ఆశయాలను సాధిద్దామని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజపల్లి వీరన్న అన్నారు. దొడ్డి కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకొని మండలకేంద్రంలో గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యాక్రమంలో డివిజన్ నాయకుడు ఊడుగు రాములు, తొర్రూరు మండల సంయుక్త కార్యదర్శి సెగ్గం యాకన్న, నాయకులు ఏరుగొండ శ్రీను,వెంకన్న, సెగ్గం పెద్దయాకన్న,లింగన్న, ప్రవీణ్,సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



గార్ల: నివాళులర్పిస్తున్న ఇమ్మడి గోవింద్



బయ్యారం: నివాళులర్పిస్తున్న నాయకులు



కేసముద్రం: మాట్లాడుతున్న రవికుమార్



నెల్లికుదురు: ఆలేరులో..

బాధ్యతల స్వీకరణ



నర్సింహస్వామి

కురవి : మండల స్పెషల్ ఆఫీసర్‌గా జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి ఎం.నర్సింహస్వామి గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఎంపీటీసీల పదవీకాలం పూర్తి కావడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు మండల స్పెషల్ అధికారిగా నియమించారు. ఈ మేరకు ఆయన బాధ్యతలను చేపట్టారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తానని తెలిపారు.

మరిపెడ.. ప్రత్యేక అధికారిగా కృష్ణమూర్తి



మరిపెడ : మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా పశు సంవర్ధకశాఖ సంచాలకులు ఎం.కృష్ణమూర్తి గురువారం బాధ్యతలు చేపట్టారు.

డోర్నకల్.. ప్రత్యేక అధికారిగా నరసింహమూర్తి

డోర్నకల్ : మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా సర్వే లాండ్స్ అండ్ రికార్డ్స్ ఏఈ నరసింహమూర్తి గురువారం బాధ్యతలు చేపట్టారు.

కేసముద్రం.. ప్రత్యేక అధికారిగా సుధాకర్



కేసముద్రం : మండల ప్రత్యేక అధికారిగా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సుధాకర్ ఎంపీడీఓ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

గూడూరు.. ప్రత్యేక అధికారిగా ఎర్రయ్య



గూడూరు : మండల ప్రత్యేక అధికారిగా ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ మంకిడి ఎర్రయ్య గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అభివృద్ధికి సహకరించాలన్నారు.

అనాథలను ఆదుకోవాలి

మహబూబాబాద్ : పేదలకు చేయూతనందించడంతో పాటు అనాథలను ఆదుకోవాలని లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ వెంకట్‌రెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ మానుకోట శాఖ కార్యదర్శి అశోక్‌రెడ్డి,-నేహ దంపతుల కుమారుడు ఆగస్త్య జన్మదినం సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలో ఆశాభవన్ అనాథ ఆశ్రమంలో 25 మంది పిల్లలకు బ్యాగులు, నోట్స్ బుక్స్, పుస్తకాలు అందజేశారు.

హుండీ లెక్కింపు

మరిపెడ : మాకుల వేంకటేశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.3.61లక్షలు వచ్చినట్లు ఆలయ చైర్మన్ నల్లాని చక్రవర్తుల రామానుజచార్యులు తెలిపారు. ఆలయంలో స్థానికులు, ఎండోమెంట్ వారి ఆధ్వర్యంలో గురువారం భక్తుల ద్వారా వచ్చిన హుండీ ఆదాయాన్ని లెక్కించారు. ఎండోమెంట్ జిల్లా పర్యవేక్షకులు నందనం కవిత, స్థానికులు రంగారెడ్డి, లక్ష్మణా చార్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవచేయడం అదృష్టం



మహబూబాబాద్ రూరల్: ఎంపీపీ, ఎంపీటీసీలను సన్మానించిన ఎమ్మెల్యే మురళీనాయక్



పెద్దవంగర: ప్రజాప్రతినిధులతో అధికారులు



గంగారం: సన్మానం పొందిన ఎంపీపీ, జెడ్పీటీసీలు

మహబూబాబాద్ రూరల్ / మహబూబాబాద్ అర్బన్ : ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావించాలని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. ప్రజా ప్రతినిధులుగా ఎన్నికై మంచి సేవలు అందిస్తే ప్రజలు మళ్లీ అవకాశం ఇస్తారని మురళీనాయక్ వివరించారు. మహబూబాబాద్ మండల ఎంపీపీ, ఎంపీటీసీల ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వంలో కక్షపూరిత రాజకీయాలు చేశారని, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీటీసీలు అభివృద్ధి పనుల విషయంలో ఎన్నో బాధలు పడ్డారన్నారు. మహబూబాబాద్ మండలంలోని గ్రామాలు, తండాజీపీల అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. ఎన్నికల వరకే పార్టీలు, జెండాలని ఎన్నికలు అయ్యాక పార్టీలకు అతీతంగా మంచి వాతావరణంలో అందరు కలిసి ఉంటూ తమ ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ నర్మద, ఎంపీపీ భూక్య మౌనికసురేందర్, వైస్ ఎంపీపీ ఎల్ది మల్లయ్య, ఎంపీడీఓ రవికుమార్, ఎంపీఓ హరిప్రసాద్, జిల్లా పరిషత్, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మహబూబ్ పాషా, షరీఫ్, ఎంపీటీసీలు రామచంద్రమ్మ, శ్రీపాల్ రెడ్డి, మంగిలాల్, రామచందర్, రోజానాగరాజు, నరేష్, భద్రిచంద్రు, యాకాంబ్రం, ఏఓ తిరుపతిరెడ్డి, పీఆర్ ఏఈ రాజశేఖర్ పాల్గొన్నారు. అలాగే శిథిలావస్థలో ఉన్న రామాస్ పాఠశాల నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కంకరబోర్డు ప్రభుత్వ రామాస్ హైస్కూల్‌ను ఎమ్మెల్యే గురువారం సందర్శించి మాట్లాడారు.

పదవికే విరమణ..సేవకు కాదు

పెద్దవంగర : ప్రజా సేవతోనే ప్రజా ప్రతినిధులకు గుర్తింపు లభిస్తుందని, విరమణ పదవికే కానీ.. సేవకు కాదని జెడ్పీటీసీ శ్రీరాం జ్యోతిర్మయి సుధీర్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వేణుమాధవ్ ఆధ్వర్యంలో పదవి కాలం ముగిసిన ఎంపీపీ ఎర్ర సబితవెంకన్న, వైస్ ఎంపీపీ బొమ్మెరబోయిన కల్పన రాజులతో పాటు ఎంపీటీసీల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ప్రజా ప్రతినిధులకు అధికారులు, మాజీ సర్పంచ్‌లు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీఓ సత్యనారాయణ, పీఆర్ ఏఈ దయాకర్, మాజీ సర్పంచ్ భీమా నాయక్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆత్మీయ వీడ్కోలు సమావేశం

గంగారం : మండల పరిషత్ కార్యాలయంలో పదవీ ముగిసిన ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు, జెడ్పీటీసీ ఈసం రమసురేష్, వైస్ ఎంపీపీ ముడిగ వీరభద్ర పోతయ్య, ఎంపీటీసీ భద్రక్క, ప్రభాకర్, కోఆప్షన్ సభ్యుడు ఎస్‌కే సయ్యద్‌లను గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. జాడి వెంకటేశ్వర్లు, ముడిగ పోతయ్య, రాదారపు కొమురయ్య, కమలహాసన్, సారయ్య, ఈసం సమ్మయ్య పాల్గొన్నారు.

గత పాలనలోనే ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం

● ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్

దంతాలపల్లి : రాష్ట్రాన్ని పదేళ్ల పాలించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ఆర్థికవ్యవస్థను చిన్నాభిన్నం చేశారని ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ అన్నారు. మండలంలోని గున్నెపల్లి రైతువేదికలో నిర్వహించిన ఎంపీటీసీల ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో గురువారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీ, సభ్యులు అప్పులు తెచ్చి గ్రామాలను అభివృద్ధి చేశారన్నారు. వారి బాధలు పట్టించుకోకుండా వారికి బిల్లులు ఇవ్వకుండా, నిధులన్ని కాళేశ్వరం, మిషన్ భగిరథ, కాకతీయ ప్రాజెక్టులకు మళ్లించి ప్రజా ప్రతినిధుల బిల్లులు మార్చి ఇబ్బందులకు గురిచేశారన్నారు. బీసీకుల గణన తర్వాత రిజర్వేషన్లు మారుతాయని, లేదంటే ఇప్పటి రిజర్వేషన్ల ప్రకారమే లోకల్ ఎన్నికలు సెప్టెంబర్ నుంచి జనవరి మధ్యలో ఎప్పుడైనా జరగవచ్చని తెలిపారు. అనంతరం ఎంపీటీసీ సభ్యులను సన్మానించారు. అనంతరం తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వరరెడ్డి, ఎంపీపీ ఉమామల్లారెడ్డి, సహకార సంఘం చైర్మన్ రాము, ఎంపీటీసీలు, ఎంపీడీఓ వివేక్‌రామ్, ఎంపీఓ అప్సర్‌పాషా, ఆయా గ్రామాల కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

కురవి : మండలంలోని నేరడ శివారు భంగ్యా తండాలో గురువారం మహబూబాబాద్ ఎక్సైజ్ శాఖ, కురవి పోలీసులు సంయుక్తంగా గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. డీపీఈఓ బి.కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో 500ల లీటర్ల గుడుంబా పానకం, 17 లీటర్ల గుడుంబా, 50 కిలోల బెల్లం స్వాధీనం చేసుకుని బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. గుడుంబా తయారి, అమ్మకాలపై అవగాహన కల్పించారు.

పీడీఎస్ బియ్యం స్వాధీనం

చిన్నగూడూరు : మంగోరిగూడెంలోని రేషన్ షాపు నుంచి అక్రమంగా ఆటోలో కోళ్ల ఫారానికి తరలిస్తున్న ఐదు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకుని స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై ఝాన్సీ గురువారం తెలిపారు. రేషన్ షాపు డీలర్, కోళ్లఫారం యజమాని, ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

ఆటో ఢీకొని ఒకరికి తీవ్రగాయాలు

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ పరిధిలోని గాంధీపురం గ్రామానికి చెందిన ధరంసోత్ కోటి తన కుమారుడితో కలిసి గురువారం ద్విచక్ర వాహనంపై జిల్లా కేంద్రానికి వస్తున్నాడు. ఈ క్రమంలో ఆటో ఆర్తీ గార్డెన్స్ ప్రాంతంలో ఒక్కసారిగా మలుపు తిప్పడంతో కోటి వస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కోటి కాళ్లు, చేతులకు తీవ్రగాయాలయ్యాయి.

యువతి అదృశ్యం

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్‌కు చెందిన భవాని అదృశ్యం కాగా ఆమె తల్లి పుష్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ గురువారం తెలిపారు.

సంక్షిప్త సమాచారం

ఆరేళ్ల చిన్నారిని కాటు వేసిన పాము

బయ్యారం : పగలు, రాత్రి లేకుండా మండలంలో కొనసాగుతున్న కరెంట్‌కోతలు ప్రాణాలమీదికి వస్తున్నాయి. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని చుంచుబంధం తండాలో గురువారం రాత్రి 7.15 నుండి 8 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ క్రమంలో గుగులోత్ హమీన ఆరుసంవత్సరాల కుమారుడు ఆది ఇంటి వద్ద ఉన్న సమయంలో తాచుపాము కరవటంతో కేకలు వేశాడు. వెంటనే తల్లిదండ్రులతో పాటు తండావాసులు వచ్చి పాముకాటుకు గురైన ఆది ని చికిత్స నిమిత్తం మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. రాత్రి వేళ కరెంట్ పోవటం వలన విషపురుగుల బారిన పడాల్సి వస్తుందని తండావాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దయాకర్‌రావు జన్మదిన వేడుకలు

తొర్రూరు/ పెద్దవంగర : మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదిన వేడుకలు గురువారం డివిజన్ కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక విశ్రాంతి భవనంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి 60 యూనిట్ల రక్తం సేకరించి రెడ్ క్రాస్ సొసైటీకి అందించారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామ శివారు పూరితండాకు చెందిన కొర్ర సందీప్ అనే యువకుడు పురుగుల మందు తాగి గురువారం రాత్రి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వివరాలిలా ఉన్నాయి. కంబాలపల్లికి చెందిన యువకులు గణేష్, దిలీప్ వారి డీజే సౌండ్ బాక్స్‌కు సంబంధించిన మిక్సర్ కనిపించకుండా పోయింది. కాగా సందీప్ అపహరించాడనే అనుమానంతో గణేష్, దిలీప్ కొద్దిరోజులుగా వేధిస్తున్నారు. ఈక్రమంలో గురువారం పెద్దమనుషుల వద్ద పంచాయితీ నిర్వహించారు. అనంతరం గణేష్, దిలీప్ కలిసి సందీప్‌ను ద్విచక్ర వాహనంపై కంబాలపల్లి పెద్ద చెరువు కట్టపైకి తీసుకెళ్లి కొట్టి అతడి సెల్‌ఫోన్‌ను లాక్కున్నారు. దీంతో సందీప్ మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. సమాచారం తెలుసుకున్న రూరల్ ఏఎస్సై సూరయ్య ఆస్పత్రికి వెళ్లి వివరాలు సేకరించి రూరల్ ఎస్సై దీపికా రెడ్డికి ఫిర్యాదు చేశారు.

వాహనాల్లోని బ్యాటరీల చోరీ

డోర్నకల్ : మండలంలోని ముల్కలపల్లిలో నిలిపి ఉన్న మూడు వాహనాల్లోని ఆరు బ్యాటరీలను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. ముల్కలపల్లికి చెందిన సామినేని సతీష్ తన మూడు టిప్పర్ వాహనాలను ప్రైవేటు పాఠశాల ఆవరణలో పార్క్ చేశాడు. బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆరు బ్యాటరీలను చోరీ చేశారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మహబూబాబాద్ రూరల్ : సోమ్లతండాకు చెందిన గుగులోత్ బాల్యా గురువారం మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ పరామర్శించారు.

కురవి : సీరోలు మండలం ఉప్పరిగూడేనికి చెందిన గంట సునీత అనారోగ్యంతో మృతి చెందింది. కాగా బాధితులను గురువారం కురవి, సీరోలు, మరిపెడ, డోర్నకల్ మండలాల కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ కాలం రవీందర్‌రెడ్డి, సీరోలు మండల ఉపాధ్యక్షుడు మలిశెట్టి వేణు పరామర్శించారు.

'విద్యార్థుల జీవితాలతో చెలగాటం'



డోర్నకల్: విద్యార్థులతో మాట్లాడుతున్న నాయకులు



కేసముద్రం: ప్రభుత్వ పాఠశాలలో..



చిన్నగూడూరులో..

నీట్ పరీక్ష పత్రాల లీకేజీ చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న వారిని తక్షణమే శిక్షించాలని ఐక్యవిద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం విద్యాసంస్థలను బంద్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ, పీడీఎస్‌యూ, వీజేఎస్, ఏఐవైఎస్ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



కురవి: గుడి సెంటర్ వద్ద ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు



బయ్యారంలో..



మరిపెడ: మాట్లాడుతున్న వీరబాబు



గార్లలో..